క్లుప్తంగా

ఘనంగా నల్లనమ్మ గ్రామోత్సవం

వీరపునాయునిపల్లె : మండలంలోని కీర్తిపల్లె గ్రామంలోని నల్లనమ్మ ఆలయ చతుర్థ వార్షికోత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా సాగింది. ఆలయ ప్రధాన అర్చకుడు ఉమామహేశ్వరశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ విజయ్‌కుమార్‌రెడ్డి దంపతులు కీర్తిపల్లెకు చెందిన ఆడబిడ్డలకు పసుపు, కుంకుమ, చీర అందజేశారు. ఆలయ వార్షికోత్సవంలో సందర్భంగా బుధవారం బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

దేశం చూపు.. ఏపీ వైపు



ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కమలాపురం : దేశంలోని ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు కేవలం మన రాష్ట్రంలో మాత్రమే అమలవుతున్నాయని, దీంతో ఇతర రాష్ట్రాల ప్రజా ప్రతినిధులందరూ మన ఏపీ వైపు చూస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ ఎన్‌సీ పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ మస్తానయ్య, మాజీ సర్పంచ్ దేవదానం ఆధ్వర్యంలో మంగళవారం 9, 10వ కౌన్సిల్ వార్డుల్లో ఇంటింటికి తిరిగి జగనన్నకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. రాజారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, గౌస్ మోహిద్దీన్, షావలి, జంగంరెడ్డి, సావిత్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు భరోసా

వేంపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని ఎంపీపీ లక్ష్మీ గాయత్రి తెలిపారు. మంగళవారం స్థానిక నాల్గవ గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యకరమం నిర్వహించారు. 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఎంపీడీఓ దివిజా సంపతి, మండల ఉపాధ్యక్షుడు బాబా షరీఫ్, ఈఓపీఆర్డీ మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేముల : మండలంలోని గొల్లలగూడూరులో మంగళవారం నిర్వహించిన రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. శిబిరంలో 350మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వైద్యాధికారి శరణ్య, వైద్య సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖరరెడ్డి, మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు జగనన్నతోనే సాధ్యం



వెల్దుర్తిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని గోనుమాకులపల్లె, వెల్దుర్తి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలసి వారు ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సర్పంచులు విశ్వనాథ్, సురేంద్రకుమార్‌యదవ్, జగనన్న సురక్ష కార్యక్రమం పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, స్థానిక నాయకులు గోవిందురెడ్డి, పుల్లారెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



కొండూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మండల కన్వీనర్ చంద్రారెడ్డి

పెండ్లిమర్రి : రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కొండూరు గ్రామ పంచాయితీలోని కొండూ రు, కొండూరు హరిజనవాడ, ఉలవలపల్లె గ్రామాలల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికలల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగిరెడ్డి, రాజారెడ్డి, సుబ్బరామిరెడ్డి, భగవాన్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం



వల్లూరులో మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి



మైలవరంలో మహిళలకు వైఎస్ అసరా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వల్లూరు : రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రధాన ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి తెలిపారు. మండలంలోని గంగాయపల్లె ఏపీ మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో మంగళవారం నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా నాలుగవ విడత సంబరాల్లో వారు రూ.5 కోట్ల 37 వేల 174 విలువ గల మెగా చెక్కును మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేశారు. అనంతరం సీఎం జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. 15 సంవత్సరాలు సీఎంగా వున్న చంద్రబాబునాయుడు ప్రజలకు అనేక హామీలను ఇచ్చి మోసగించారని విమర్శించారు. మహిళల కష్టాలను చూసి చలించిన జగన్ 45 సంవత్సరాలకే మహిళలకు పెన్షన్ సౌకర్యం కల్పించాడన్నారు. దాన్ని రాకుండా చేయడానికి చంద్రబాబునాయుడు తన అనుచరుల ద్వారా కోర్టుకు వెళ్లి అడ్డగించారని విమర్శించారు. జగనన్న ఇచ్చిన హామీలను క్యాలెండర్ ప్రకారం అమలు చేసి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు నగదును జమ చేశారన్నారు. రాబోవు ఎన్నికల్లో ఆచరణ సాధ్యం కాని హామీలతో తిరిగి ప్రజలను మభ్యపెట్టడానికి టీడీపీ సిద్ధమవుతోందని, వాటిని తిప్పికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేత ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, మండల స్పెషలాఫీసర్ బ్రహ్మయ్య, ఏసీ రఘునాథరెడ్డి, ఎంపీడీవో జయశ్రీ, ఈవోపీఆర్డీ ప్రసాద్, ఏపీఎం శైలజ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నేతలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

మైలవరంలో..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మైలవరం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో 4వ విడత వైఎస్ అసరా చెక్కును మహిళలకు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అందజేసి మాట్లాడారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీ మేరకు 4 విడతల్లో పూర్తి రుణ మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పథకాలు అందించారన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం డ్వాక్రా మహిళలు వైఎస్ జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ చేరెడ్డి సావిత్రి, జడ్పీటీసీ మహాలక్ష్మీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి, ఎంపిడిఓ షంషాద్ బాను, సర్పంచ్ సోనుబాయ్ తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నాల్గవ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి, జెడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డిలు పాల్గొని మహిలకు చెక్కును అందజేశారు. వారు మాట్లాడుతూ కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలంటే మహిళ పాత్ర కీలకమన్నారు. దీంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను మహిళలకు వర్తించేలా ప్రవేశపెట్టారన్నారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. అలాగే డ్వాక్రా మహిళలకు రూ.4.11కోట్ల వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ రాఘవరెడ్డి, ఏపీఎం మంజునాథ, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ గౌడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, మల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వెలుగు సీసీలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



వేములలో డ్వాక్రా మహిళలకు మెగా చెక్కును అందిస్తున్న మండల ఇన్‌చార్జి, ఎంపీపీ, జెడ్పీటీసీ

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : స్థానిక ఎంపీడీవో అవరణలో డ్వాక్రా మహిళలకు నాలుగో విడత వైఎస్సార్ ఆసరా క్రింద 811 స్వయం సహాయ సంఘాలకు రూ.7.70 కోట్ల మెగా చెక్కు మంగళవారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ మహిళలు అన్నిరంగాల్లో ముందు ఉండాలని మహిళలకు పెద్ద పీట వేశాడన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్ నాగమల్లారెడ్డి, తహశీల్దార్ ఉదయ భాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్ రెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ రఘునాథ్‌రెడ్డి, ఏపీఎం వెంకటేశ్వరావు, మహిళలు పాల్గొన్నారు.

కరెంటు బిల్లులపై ప్రజాభిప్రాయాలు తెలుపవచ్చు

పులివెందుల రూరల్ : రాబోయే కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కరెంటు బిల్లుల విషయంపై ప్రజాభిప్రాయాలు ఉంటే ఎవరైనా తెలుపవచ్చునని ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ సురేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని అంబకపల్లె రోడ్డులో ఉన్న డివిజనల్ కార్యాలయంలో విశాఖపట్టణం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు ఎవరైనా తమ సమస్యలను ప్రజాభిప్రాయాల ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చునని.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వచ్చిన ప్రజాభిప్రాయాలను పరిశీలించి వీటిని పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతామన్నారు. వినియోగదారుల సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. విద్యుత్ డీఈ శ్రీనివాసులు, ఏడీఏ గురుమోహన్, ఏఈలు జగదీశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన ఉండాలి

పులివెందుల రూరల్ : రోడ్డు ప్రమాదాలపట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పులివెందుల రూరల్ సీఐ బాలమద్దిలేటి, ఎంవీఐ ఇన్‌స్పెక్టర్ బీవీ ప్రసాద్‌లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని పాత జూనియర్ కళాశాల సమీపంలో ఎస్ఐ హుస్సేన్, ఆర్టీసీ డీఎం రామకృష్ణల ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలపట్ల ప్రజలకు, ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధి పొంది ఉంటేనే ఆశీర్వదించండి

జమ్మలమడుగు : వైఎస్సార్‌సీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల లబ్ధి పొంది ఉంటేనే జగనన్నను ఆశీర్వదించండి అని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం పట్టణంలోని మూడో వార్డులో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న నాయకులు ఫ్యాక్షన్‌ను ప్రొత్సహించి ప్రజలు భయపడేవిధంగా పాలన సాగించారన్నా రు. తాను ఎమ్మెల్యేగా ఎంపికైన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఏ చిన్న సంఘటనలు కూడా నియోజకవర్గంలో జరుగలేదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, వైఎస్సార్‌సీ పీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, వార్డు ఇన్‌చార్జి కొండారెడ్డి, హస్త కళల అభివృద్ధి చైర్మన్ బడిగించల విజయలక్ష్మీ, మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి, కౌన్సిలర్ పోచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలు

ఎర్రగుంట్ల : స్థానిక 13వ వార్డులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డిలు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.



ఎర్రగుంట్లలో సీసీరోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు భూమి పూజ

ఎర్రగుంట్ల : స్థానిక 11, 13 వార్డులలో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి భూమిపూజ చేసి మాట్లాడారు. 11వ వార్డు ప్రజల కల నేటితో నెరవేరుతుందన్నారు. రూ.15 లక్షలు ఎంపీ నిధులతో 11 వార్డులో సీసీ రోడ్డుకు, 13వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.35 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జైబున్నీసా, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, 11వ వార్డు కౌన్సిలర్ పెన్నార షీద్, 13వ వార్డు కౌన్సిలర్ కోకోకోల గౌస్, 12వ వార్డు ఇన్‌చార్జి యూసాబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు ప్రారంభం

వల్లూరు : మండలంలోని పైడికాలువలో రూ.43.60 లక్షలతో గ్రామ సచివాలయ భవనం, రూ.23.94 లక్షలతో రైతు భరోసా కేంద్ర భవనం, లేబాకలో రూ.20.80 లక్షలతో డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనం, కొప్పోలులో రూ.43.60 లక్షలతో గ్రామ సచివాలయ భవనం, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాలను మంగళవారం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డిలు ప్రారంభించి మాట్లాడారు. దళారులకు, మోసాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే ధ్యేయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ సత్ఫలితాలను ఇస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, సర్పంచ్ చెన్నమ్మ, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఓబీ సుబ్బారెడ్డి, గంగిరెడ్డి, నారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి, రామాంజనేయరెడ్డి, రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, దేవానందరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శివారెడ్డి, శివకుమార్‌రెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



లేబాకలో విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి

విశాఖ డీపీటీఓపై చర్యలు తీసుకోవాలి

జమ్మలమడుగు : ఎస్ఎంయూఏ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్న విశాఖపట్నం డీపీటీఓపై ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలంటూ స్థానిక ఆర్టీసీ డిపోలోని గ్యారేజి వద్ద ఎస్ఎంయూఏ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. మంగళవారం ఎస్ఎంయూఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మికులు ఎర్ర బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

రాంగోపాల్‌రెడ్డీ.. అబద్ధాలు మానుకో

– వైఎస్సార్‌సీపీ సింహాద్రిపురం మండల నాయకులు

పులివెందుల : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి అవాస్తవాలు మాట్లాడటం మానుకోవాలని వైఎస్సార్‌సీపీ సింహాద్రిపురం మండల నాయకులు, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి బీఎస్ బ్రహ్మానందరెడ్డి, రఘునాథరెడ్డి, మహేశ్వరరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల పట్టణంలోని భాకరాపురంలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాంగోపాల్‌రెడ్డి మొగమూరు వంక గురించి మాట్లాడుతున్నారన్నారు. మొగమూరు వంకను రూ.110కోట్లతో ఈ ప్రభుత్వంలో అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. అదే మొగమూరు వంకను టీడీపీ అధికారంలో కల్పతరువుగా వాడుకొని నీరు – చెట్టు పేరుతో ఎలాంటి పనులు చేయకుండా దోచుకున్న చరిత్ర టీడీపీ నాయకులది అన్నారు. అందుకే ఇప్పుడు అభివృద్ధి జరుగుతుంటే వారికి బాధ వేస్తోందన్నారు. రాంగోపాల్‌రెడ్డి కాంబల్లె గ్రామంలో రోడ్డుకిరువైపులా ఉన్న మొగమూరు వంకకు నీరు–చెట్టు పేరుతో ఎంత దోచుకుతిన్నది రికార్డులతో సహా ఉందన్నారు. ఎలాంటి అభివృద్ధి చేయకుండా బిల్లులు కాజేశారన్నారు. బిల్లులు డ్రా చేయాలంటే రికార్డులు, మెజర్‌మెంట్స్ అన్నింటిని ఒక పద్ధతి ప్రకారం నమోదు చేస్తేనే బిల్లులు పాస్ అవుతాయన్నారు. టీడీపీ హయాంలో మాదిరి అడ్డగోలుగా దోచుకోలేదన్నారు. మొగమూరు వంక కింది నుంచి మొదటి వరకు ఒక చిన్న తప్పు రాంగోపాల్‌రెడ్డి చూపించినా ఎలాంటి దానికైనా సిద్ధమన్నారు. అదే 2014–19 వరకు టీడీపీ హయాంలో కాంబల్లె గ్రామానికి చెందిన నీరు – చెట్టు ద్వారా రాంగోపాల్‌రెడ్డి ఎంత దోచుకున్నది రికార్డులతో సహా ఉందన్నారు. మైక్రో ఇరిగేషన్ గురించి అర్థం తెలియని రాంగోపాల్‌రెడ్డి మైక్రో ఇరిగేషన్ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వాస్తవానికి మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న మీ పార్టీ ఏదైనా అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. మైక్రో ఇరిగేషన్ అనే పదం దివంగత వైఎస్సార్ హయాంలో వచ్చిందన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పులివెందులను, నల్గొండలోని ఒక నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని మైక్రో ఇరిగేషన్‌ను మొదలుపెట్టడం జరిగిందన్నారు. ఆ తర్వాత 2014–19 టీడీపీ హయాంలో ఒక ఎకరాకు కూడా నీరు అందించలేదన్నారు. తర్వాత 2019 నుంచి ఇప్పటివరకు ఈ ప్రభుత్వంలో గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 30వేల ఎకరాలకు, అలాగే పీబీసీ కెనాల్ ద్వారా 30వేల ఎకరాలకు, లింగాల కుడికాలువ ద్వారా 30వేల ఎకరాలకు నీరు అందించడం జరిగిందన్నారు. రాంగోపాల్ ఏనాడూ పట్టించుకోని ఆయన సొంత గ్రామమైన కాంబల్లెకు రెండున్నర కిలోమీటరు మేర పీబీసీ ఆయకట్టు అందించడం జరుగుతోందన్నారు. 2004లో 5ఎకరాలు ఉన్న రాంగోపాల్‌రెడ్డి ఇప్పుడు వంద కోట్ల ఆస్తులకు ఎలా చేరువయ్యారన్నారు. నియోజకవర్గంలో కేవలం 5శాతం ఓటు బ్యాంక్ ఉన్న టీడీపీ నాయకులు అభివృద్ధి అనే మాటకు అర్థం తెలియని వీరు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సింహాద్రిపురం మండల నాయకులు

మాట నిలబెట్టుకోవడం వైఎస్సార్ సీపీ నైజం

కమలాపురం : ఇచ్చిన మాట నిలబెట్టు కోవడం వైఎస్సార్ సీపీ నైజం అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ సాదిక్ తెలిపారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆడుదాం ఆంధ్రా పోటీల ప్రారంభోత్సవంలో అక్కడ కేవలం క్రికెట్ టీం మాత్రమే ఉందని, క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆ క్రీడకు సంబంధించిన క్రీడాకారులను ఉద్దేశించి పారితోషికం పెంచి ఇస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. టీడీపీ నాయకులు దీనిని కూడా రాజకీయం చేస్తున్నారని, ఇలాంటి చౌకబారు ప్రకటనలు మానుకోవాలని హితవు పలికారు. ప్రతి రోజు 30, 50, 100 కుటుంబాలు టీడీపీలో చేరారని గ్రూపుల్లో పెట్టుకుంటున్నారని, టీడీపీ కార్యకర్తలకే తిరిగి కండువాలు వేసుకుంటున్నారని వారు ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ వర్ధంతి



గాంధీజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, తదితరులు

పులివెందుల రూరల్ : పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం గాంధీజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప అధికారులు, సిబ్బందితో కలిసి గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మార్కెట్ యార్డు సెక్రటరీ రత్నరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె : యువత జాతిపిత మహాత్మ గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. మంగళవారం మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్–9 ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీలో గాంధీజీ చిత్ర పటానికి నివాళులర్పించారు. స్థానిక శ్రీవాసవీ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

కమలాపురం : మహాత్ముని జీవితం అందరికీ ఆదర్శం అని పెద్దచెప్పలి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఓబుల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సర్ సివి రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీజీ జీవితంపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను ప్రారంభించారు.

పరామర్శ

వల్లూరు : మండలంలోని కొప్పోలులో అనారోగ్యంతో బాధపడుతున్న మోపూరి యల్లారెడ్డిని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి మంగళవారం పరామర్శించారు. గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితిని గురించి ఆరా తీశారు.

వెంకటప్ప స్కూలు విద్యార్థుల ప్రతిభ



ఆర్డీఓ వెంకటేశులు చేతులమీదుగా బహుమతులు అందుకుంటున్న వెంకటప్ప స్కూలు విద్యార్థులు, తదితరులు

పులివెందుల : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలలో పులివెందుల వెంకటప్ప స్కూలు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. పులివెందులలోని వైఎస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ క్రీడా మైదానంలో జరిగిన నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలలో పులివెందులలో దివంగత వైఎస్సార్ తన గురువు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన శ్రీవెంకటప్ప మెమోరియల్ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం సాధించారు. అందుకు సంబంధించి మంగళవారం సాయంత్రం పాఠశాల విద్యార్థులకు పులివెందుల ఆర్డీఓ వెంకటేశులు బహుమతి ప్రదానం చేశారు. వెంకటప్ప స్కూలు విద్యార్థులు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. గతంలో కూడా అనేక క్రీడా పోటీలలో విశేష ప్రతిభ కనబరిచారన్నారు. ఈ పాఠశాల నుంచి పలువురు విద్యార్థులు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిల పోటీలకు ఎంపికయ్యారు. మొదటి స్థానం రావడంపట్ల ఆ పాఠశాల కరస్పాండెంట్ మంజుల, ప్రిన్సిపాల్ సారాలు మాట్లాడుతూ తమ విద్యార్థులు మొదటి స్థానం సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే పీఈటీ వెంకట ప్రభావతి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు క్రీడలపట్ల ఎంతో ఆసక్తి కనబరుస్తారని.. వారు ఇప్పుడే కాకుండా రాబోయే కాలంలో మరిన్ని విజయాలు సాధిస్తారని ఆమె తెలిపారు.

జగన్‌తోనే సంక్షేమ పథకాలు కొనసాగింపు

వల్లూరు : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని కొనసాగించడం ఆయనతోనే సాధ్య మని వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి పేర్కొన్నారు. తోల్లగంగనపల్లె గ్రామ పంచాయతీ పరిధి లోని కుముద్ బెన్ జోషి నగర్, థెరిసా నగర్, రామిరెడ్డి కొట్టాలు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్ర చారాన్ని నిర్వహించారు. పథకాలన్నీ కొనసాగాలంటే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలన్నారు. జడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, సర్పంచ్ రాజన్న, పార్టీ నేతలు చంద్రారెడ్డి, అయవారురెడ్డి, ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, సుద ర్శన్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రాజు కుళాయప్ప, బాబా, కరీముల్లా, విశ్వనాథరెడ్డి, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.



కేటీజే నగర్‌లో ప్రచారం చేస్తున్న మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం

పులివెందుల టౌన్ : పులివెందుల మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్‌తో కలిసి వారు మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. పులివెందుల ఉలిమెల్ల రోడ్డులో గోశాలను ఏర్పాటు చేశామని.. త్వరలో ప్రారంభిస్తామన్నారు. ప్రతి కౌన్సిలర్ తమ వార్డు పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లను విజిట్ చేసి స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. బుధవారం శ్రీకర్ కల్యాణ మండపంలో జరిగే వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. అనంతరం కౌన్సిల్ ఆమోదం కోసం ఉంచిన గెజిట్‌ను చదివి వినిపించగా.. దీనికి కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన నరసింహారెడ్డిని శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



కమిషనర్ నరసింహారెడ్డిని సత్కరిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి, మున్సిపల్ చైర్మన్